ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

మోడీతో బాబు పొత్తు, జగన్ తొత్తు : షర్మిల

విజయవాడ రాణిగారితోట సభలో మాట్లాడుతున్న షర్మిల, చిత్రంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులతోపాటు సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర నాయకులు డి.కాశీనాథ్, సెంట్రల్ కార్యదర్శి బి.రమణరావు, పి.కృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్లు

- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో 529 దాఖలు
- విజయవాడ, మచిలీపట్నం పార్లమెంట్లకు 79
- 14 అసెంబ్లీలకు 450
- నేడు పరిశీలన
- 29 వరకు ఉపసంహరణకు అవకాశం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం గురువారం మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. ఈనెల 18వ తేదీ నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. చివరి రోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు పలువురు స్వతంత్రులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. గత వారం రోజుల్లో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మొత్తం 529 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో 292, కృష్ణాజిల్లాలో 237 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. అలాగే విజయవాడ, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాలకు 79 దాఖలుకాగా, వీటిలో విజయవాడకు 42, మచిలీపట్నంనకు 37 నామినేషన్లు పడ్డాయి. రెండు జిల్లాల్లోని 14 అసెంబ్లీ స్థానాలకు 450 దాఖలయ్యాయి. వీటిలో ఎన్‌టిఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 250, కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు 200 నామినేషన్లు పడ్డాయి.

ఎన్‌టిఆర్ జిల్లాలో నామినేషన్ల చివరి రోజున గురువారం మొత్తం 116 దాఖలుకాగా, వీటిలో విజయవాడ పార్లమెంటుకు 22, ఏడు అసెంబ్లీలకు 94 దాఖలయ్యాయి. విజయవాడ పశ్చిమకు 22, సెంట్రల్‌కు 11, తూర్పుకు 13, మైలవరంనకు 13, జగ్గయ్యపేటకు 11, తిరువూరుకు 10, నందిగామకు 14 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే కృష్ణాజిల్లాలో చివరి రోజున మొత్తం 95 నామినేషన్లు దాఖలుకాగా, వీటిలో మచిలీపట్నం పార్లమెంట్‌కు 19, ఏడు అసెంబ్లీలకు 76 నామినేషన్లు దాఖలయ్యాయి. గత వారంరోజుల్లో గుడివాడ అసెంబ్లీకి అత్యధికంగా 40 దాఖలుకాగా, మచిలీపట్నానికి 36, గన్నవరంనకు 34, పెనమలూరుకు 26, పెడనకు 24, అవనిగడ్డకు 23, పామర్రుకు 17 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు గుడివాడకు 23, మచిలీపట్నంనకు 13, పెడనకు 8, గన్నవరంనకు 9, అవనిగడ్డకు 9, పెనమలూరుకు 8, పామర్రుకు 6 నామినేషన్లు దాఖలయ్యాయి. కొందరు అబ్యర్థులు రెండు మూడు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 26న నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. అనంతరం వెంటనే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు.

నామినేషన్ చిత్రాలు

ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లను పోలిన పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. జనసేన పార్టీ అవనిగడ్డ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ రంగంలో ఉండగా, ఈ నియోజకవర్గంలో నవరంగ్ పార్టీ నుంచి బోయిన బుద్ధప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. జనసేన మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పోటీలో ఉండగా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా వల్లభనేని నాగ పవన్ కుమార్ నామినేషన్ వేశారు. టిడిపి పెడన అభ్యర్థిగా కాగిత కృష్ణప్రసాద్ రంగంలో ఉండగా, ఇక్కడ ఇండిపెండెంట్‌గా కాగిత శ్రీహరి కృష్ణప్రసాద్ నామినేషన్ వేశారు. వైసిపి గుడివాడ అభ్యర్థిగా కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) పోటీలో ఉండగా, వెంకటేశ్వరరావు కొడాలి పేరుతో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు.

సిపిగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌గా పిహెచ్‌డి రామకష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ముందుగా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బాధ్యతలను స్వీకరించారు. రామకష్ణ 2001లో డిఎస్‌పిగా తెలంగాణా రాష్ట్రం నల్గొండ జిల్లా దేవరకొండ, వరంగల్ జిల్లా పరకాల, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పనిచేశారు. అడిషనల్ ఎస్‌పిగా తూర్పుగోదావరి, నల్గొండ జిల్లాల్లో పనిచేశారు. ఎస్‌పిగా కౌంటర్ ఇంటెలిజెన్స్, స్పెషల్ ఇంటెలిజెన్స్ తదితర విభాగాలతోపాటు చిత్తూరు, గుంటూరు రూరల్, కడప, నెల్లూరు, గుంటూరు అర్బన్‌లలో పనిచేశారు. 2020లో డిఐజిగా ఉద్యోగోన్నతి ఎస్ఇబి డైరెక్టర్‌గా పనిచేశారు. ఎసిబి అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేస్తూ ఈ ఏడాది జనవరిలో ఐజిగా (మిగతా 2లో)

ఎసిబి వలలో జిల్లా ఖజానా ఉద్యోగి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పెండింగ్లో ఉన్న వేతనాల బిల్లు మంజూరు చేయడానికి రూ.10 వేలు లంచం డిమాండ్ చేసిన జిల్లా ఖజానా శాఖ జూనియర్ అకౌంటెంట్ నాగేశ్వర వర ప్రసాద్‌ను గురువారం అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు (ఎసిబి) రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి ఎఎస్‌పి స్నేహిత మీడియాకు వెల్లడించిన తెలిపిన వివరాల ప్రకారం.... మచిలీపట్నం కార్పొరేషన్లో డ్రైవర్‌గా ఉద్యోగం చేస్తున్న అమీర్ గత ఏడాది అనారోగ్యంతో మరణించాడు. దీంతో ఆయన భార్య షాజహకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించారు. దీంతో ఆమెకు జనవరి నుండి వేతనాలు (మిగతా 2లో)

దాళ్వా ధాన్యం అమ్మకాలకు

దళారులే దిక్కు

- కామన్ రకం 75 కిలోల బస్తా కనీస మద్దతు ధర రూ.1637
- మార్కెట్ ధర రూ.1050 నుంచి రూ.1075కు మాత్రమే కొనుగోలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

దాళ్వా ధాన్యం దిగుబడులు అధికంగా వచ్చాయన్న ఆనందం రైతుల్లో ఆవరైపోతోంది. ఆర్‌బికెల ద్వారా ధాన్యం సేకరణ నిలిపివేయడంతో దళారులు అడిగికాడికి అమ్ముకోవాల్సి పరిస్థితి ఏర్పడింది. కామన్ రకం 75 కిలోల బస్తా ధాన్యం రూ.1637కు కొనుగోలు చేయాల్సి ఉంది. యంత్రాలతో కోసిన పచ్చి ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో వేసవిలో బస్తాకు ఆరు కిలోల వరకు తరుగు కింద రూ.131.2 వరకు మిల్లర్లు మినహాయించుకుంటే సరిపోతుంది. ఒక్కో బస్తాకు రూ.356 నుంచి రూ.331 వరకు కోత విధిస్తున్నారు. కేవలం బస్తా ధాన్యం రూ.1150 నుంచి రూ.1175 కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో పంట దిగుబడులు పెరిగినా సాగు గిట్టుబాటుకాని

పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ప్రాజెక్టుల్లో నీరు లేని కారణాన్ని చూపుతూ దాళ్వా వరి సాగు చేయవద్దని ప్రభుత్వ యంత్రాంగం ప్రకటించింది. ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలంగా లేని 60 వేల ఎకరాల సముద్ర తీర ప్రాంత చౌడు భూముల్లో రబీలో ఎటువంటి పంటలు సాగు చేయలేదు. వ్యవసాయ భూముల్లో బోర్లు, విద్యుత్ మోటార్ల వసతి ఉన్న కంకిపాడు, పెనమలూరు, ఉయ్యూరు తదితర మండలాల్లో 10,909 ఎకరాల్లో దాళ్వా వరి సాగు చేశారు. యంత్రాలతో దాళ్వా (మిగతా 2లో)

35 బస్తాలు పండినా నష్టమే

వేముల బోడయ్య, పురనాదిపాడు, కంకిపాడు మండలం

నాలుగెకరాల్లో దాళ్వా వరి సాగు చేశా. ఎకరాకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టా. 35 బస్తాలు దిగుబడి వచ్చింది. బస్తా రూ.1150 కి అమ్ముకున్నా. పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు లెక్కేస్తే చేతికి మిగిలేదేమీలేదు. ఇంట్లో ఉన్నవాటిని అమ్మి ఎదురు కట్టాల్సి వస్తుంది.

కమ్యూనిస్టుల కంచుకోట నందిగామ

- టిడిపి, కాంగ్రెస్ ఎంఎల్ఎలకు నాలుగు మంత్రి పదవులు
- మూడుసార్లు గెలిచిన వసంత నాగేశ్వరరావు

నందిగామ గాంధీబొమ్మ సెంటర్

కథనం మధ్య పేజీలో

సిపిగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి) : ఉద్యోగోన్నతి పొందారు. ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. సిపి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో డిసిపిలు కె.శ్రీనివాసరావు, అధిరాజ్ సింగ్ రాణా, ఎబిటి ఎస్.ఉదయరాణి, టి.హరికిష్ణ, కె.చక్రవర్తి, బి.రామకష్ణ, ఎడిసిపిలు టి.కనకరాజు, కృష్ణమూర్తి నాయుడు, శ్రీహరిబాబు, డి.ప్రసాద్, ఎసిపిలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో జిల్లా ఖజానా ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

రావల్సి ఉంది. వేతనాల బిల్లులు జిల్లా ఖజానా కార్యాలయానికి చేరాయి. దీంతో ఆమె వేతనాల బిల్లులు మంజూరుకు ఖజానా శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతోంది. అయితే బిల్లు మంజూరు చేయాలంటే రూ.10 వేలు లంచం ఇవ్వాలని సంబంధిత సెక్షన్ జూనియర్ అకౌంటెంట్ లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఆమె ఎసిబి అధికారులను ఆశ్రయించారు. నిఘా పెట్టిన అధికారులు నాగేశ్వర వర ప్రసాద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఎసిబి డిఎస్‌పి సత్యానంద్ పాల్గొన్నారు.

దాళ్వా ధాన్యం అమ్మకాలకు దళారులే దిక్కు

(మొదటి పేజీ తరువాయి)

వరి నూర్పిడి జరుగుతోంది. జనవరిలో నాట్లు పూర్తయిన భూముల్లో ఎకరాకు 50 బస్తాలు, ఫిబ్రవరిలో నాట్లు వేసిన వరికి 35 నుంచి 40 బస్తాలు దిగుబడులు వస్తున్నాయి. యంత్రాలతో నూర్చిన పచ్చి ధాన్యం సేకరించే క్రమంలో తేమ శాతం ఆధారంగా బస్తాకు ఆరు కిలోల వరకు తరుగు కింద తీసుకుని ధర నిర్ణయించాలి. బస్తాకు రూ.130.98 వరకు కోత విధించి మిగిలిన రూ.1,506.02 నగదు రైతులకు చెల్లించాలి. అయితే కేవలం రూ.1150 నుంచి 1175కు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

దిగుబడులు పెరిగినా మిగిలేది రెక్కల కష్టమే

దాళ్వా సాగుకు ఎరువులు, పురుగుమందుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఖర్చులు ఎక్కువవుతాయి. ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. 35 బస్తాలు దిగుబడి వచ్చిన రైతులకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు మాత్రమే దక్కాయి. 50 బస్తాల పండించిన రైతులకు సైతం ఎకరాకు రూ.19 వేలు మాత్రమే పెట్టిన పెట్టుబడులకు అదనంగా మిగిలింది.

దఖలు దస్తావేజులు పోయినవి

గన్నవరం శివారు మర్లపాలెం గ్రామానికి చెందిన గండికోట పద్మావతి భర్త నరసింహారావు(లేటు)కు పెనమలూరు మండలం కానూరు పంచాయతీలోని మురళినగర్ లో ఆర్‌ఎస్ నెంబర్ 7/4బి లో రెండు సెంట్లు ఖాళీ నివేశన స్థలమునకు సంబంధించి దఖలు దస్తావేజు నెంబర్ 7626/2001 పోయినది. 20/4/24న మర్లపాలెం నుంచి గన్నవరానికి బైక్ మీద దస్తావేజు జిరాక్స్ నిమిత్తం తీసుకువస్తుండగా మార్గం మధ్యలో జారిపోయినది. వెనక్కి వెళ్లి వెతికిన దొరకలేదు. దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది ఫోన్ నెంబర్ కు ఇవ్వగలరు.

ఇట్లు
గండికోట పద్మావతి,
గన్నవరం శివారు మర్లపాలెం, కృష్ణాజిల్లా,
సెల్ : 9951625069,

తిరుపతమ్మకు బాబూరావు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ముత్యాలంపాడు అంబేద్కర్ కాలనీ రెండో లైన్లో నివాసం ఉంటున్న బండి తిరుపతమ్మ (సరోజిని) (69) గురువారం మరణించారు. ఆమె మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి హెచ్.బాబూరావు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆమెకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు బండి శ్రీను సిపిఎం అభిమానిగా ఉండేవారు. ఆయన కూడా గతంలోనే మరణించారు. ఆమె రెండో కుమారుడు బండి అంజి కూడా గతంలో మరణించారు. మూడో కుమారుడు బండి ప్రసాద్ రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కుమార్తె పద్మ మున్సిపల్ కార్మికురాలిగా పనిచేస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మోతీ, జి.నాగరాజు పాల్గొన్నారు.

Format C-1
Declaration about Criminal Cases

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the Candidate : **VAKATI RAVICHANDRA REDDY**
D.No.06, Kongunta, Gudur Mandal,
Nellore District, A.P.

Name of the Political Party : **LIBERATION CONGRESS**
Name of the Election : **PARLIAMENTARY CONTESTING VIJAYAWADA-2024 (GENARAL)**
Name of the Constituency : **VIJAYAWADA**

I, **VAKATI RAVICHANDRA REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No	Name of the P.S.	Cr.No. & Section of Law	Date of FIR	Present stage of case
1	Durgapur PS	FIR 200 / 2023 420, 406, 120 (b)	12-01-2023	

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the Court & Date(s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punishment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd./-**VAKATI RAVICHANDRA REDDY**
PARLIAMENTARY CONTESTING CANDIDATE, VIJAYAWADA
ANDHRAPRADESH STATE-2024

గ్రామ పంచాయతీ కార్యాలయం - కేతనకొండ

ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 04/2024 **తేదీ: 25.04.2024**

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామపంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా ఐటమ్‌లకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 29-04-2024వ తేదీ సోమవారం ఉదయం 11-00 గం.ల వరకు సీల్డు టెండర్లు కోరబడి, అదేరోజు ఉదయం 11.30 గం.లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు చేయబోవు వారు నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండరు దరఖాస్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు, షరతులు కార్యాలయపు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	కేతనకొండ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు-8 మంది, నీటి సరఫరా నిర్వహణకు-1 మంది, వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులకు-1 మంది వెరశి మొత్తం-10 మందిని సప్లయ్ చేయవలసి వున్నది.	1.4.2024 నుండి 31.3.2025 వరకు ఒక సంవత్సర కాలము	రూ.1000/-

నోట్ : 1) ఈ గ్రామపంచాయతీచే నిర్ణయించిన షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. 2) లేబరు యాక్టు ప్రకారం కనీస వేతనమునకు తక్కువగా టెండరు వేయరాదు. 3) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 4) కాంట్రాక్టు లేబరునకు కొబ్బరినూనె, పాదరక్షలు, దుస్తులు టెండరుదారు భరించవలెను.

సం॥ యం.సరోజబాయి
పంచాయతీ కార్యదర్శి,
కేతనకొండ గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం - కొటికలపూడి

ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 05/2024 **తేదీ: 25.04.2024**

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొటికలపూడి గ్రామపంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా ఐటమ్‌లకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది.27-04-2024వ తేదీ శనివారం ఉదయం 11-00 గం.ల వరకు సీల్డు టెండర్లు కోరబడి, అదేరోజు ఉదయం 11-.30 గం.లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు చేయబోవు వారు నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండరు దరఖాస్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు, షరతులు కార్యాలయపు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	కొటికలపూడి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు-6 మంది, నీటి సరఫరా నిర్వహణకు-1 మంది, వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులకు-1 మంది వెరశి మొత్తం-8 మందిని సప్లయ్ చేయవలసి వున్నది.	1.4.2024 నుండి 31.3.2025 వరకు ఒక సంవత్సర కాలము	రూ.1000/-

నోట్ : 1) ఈ గ్రామపంచాయతీచే నిర్ణయించిన షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. 2) లేబరు యాక్టు ప్రకారం కనీస వేతనమునకు తక్కువగా టెండరు వేయరాదు. 3) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 4) కాంట్రాక్టు లేబరునకు కొబ్బరినూనె, పాదరక్షలు, దుస్తులు టెండరుదారు భరించవలెను.

సం॥ యం.సరోజబాయి
పంచాయతీ కార్యదర్శి,
కొటికలపూడి గ్రామపంచాయతీ.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA.

E.P. No. 309/2022 in A.C.P. No. 73/2016

Between :
M/s Shriram Chits Pvt. Ltd.,
Governorpet Branch, Vijayawada...DHR
Vs
G.Radha Krishna & Others .... JDRs

To,

JDr.No.1 : G.Radhakrishna Rao, S/o G.Narasimha Rao, Hindu, aged about 60 years, Occupation : Employee, Designation, Supervisor General Airports Authority of India, Hyderabad. R/o C-51, AAI Resident Colony, Begumpeta, Airport, Hyderabad.

J.Dr.No.2 : D.Veeraiah, S/o D.Sripochaiah, Hindu, aged about , Occupation : Employee, Designation : Sr. Superindent, General Airports Authority of India, Hyderabad, R/o D.No. C-27, AAI, Resident Colony, Begumpet, Airport, Hyderabad.

J.Dr.No.3 : K.Srinivas, S/o K.Narayana, Hindu, aged about 42 years, Occupation : Employee, Designation, Attender (Office), D.No. 2-13, Kothapeta, Dilshuknagar, Hyderabad.

పై నెంబరు E.P. లో DHR Company వారు JDr. 1 to 3 పై Decree బాకీని ఖర్చులతో రాబట్టుకొనుటకు U/Or R21 R48 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై E.P.లో 1 to 3 వ Jdrకు U/O R 21 R48 CPC ప్రకారం నోటీసులు నిమిత్తం ది. 20-5-2024 నకు శ్రీ కోర్టువారు వాయిదాగా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు 1 to 3 వ JDr. పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదాతేది : 20-5-2024

వేమూరి రవిశంకర్,
అడ్వకేట్, విజయవాడ.

IN THE COURT OF PRL., JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.NO. 1871 /2022

BETWEEN:-
CANARA BANK, N.T.R. CIRCLE BRANCH, VIJAYAWADA, REPTD.BY ITS CHIEF MANAGER .....PLAINTIFF
AND
BHUPATHI PITCHAIAH ....DEFENDANT

Defendant:- Bhupathi Pitchaiah, S/o. Venkateswaralu, Hindu, aged 45 years, residing at D.No.74-7-10, Donka Road, Patamata, Vijayawada-520010 within the Jurisdiction of JCJC, Vijayawada.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 17-05-2024 for your appearance. Therefore you are hereby directed to appear on 17-05-2024 at 10.30 A. M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE
 # 41-9-18, L.R.K. Towers, SF-2, 2" Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka,Vijayawada-13,

మహారాజశ్రీ దరిశి జుడీషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ వారికోర్టులో

M.C No. 19/2023

కంచర్ల కోటేశ్వరమ్మ వగైరా ......పిటీషనర్స్
Vs
కంచర్ల ప్రవీన్ ...... రెస్పాండెంట్

To:

కంచర్ల ప్రవీన్, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం.74-6/7, నేతాజీ రోడ్, అయ్యప్ప నగర్, విజయవాడ టౌన్, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు పిటీషనర్ నీపై భరణం పరిహారం కోరి పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల తే.03-05-2024 ది ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హజరు అయ్యి తెలుపు కొనవలెను. లేని యడల నీకు పరోక్షంగా తీర్మాణం చేయబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 03-05-2024

ఇట్లు
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9440109385

స్థలం: దరిశి
తేది: 25-04-2024

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT GUDIVADA

S.O.P. No. 1 of 2024

Between:

1) Kolli Jaya Rani,
W/o. late Kolli Srinivasa Rao, Hindu, aged 42 years, Permanent R/at D.No.9-98-1, Nimmagadda Vari Street, Gudlavalleru Village and Mandal, Krishna District, Presently R/at Gudivada.

2) Kolli Chandan,
S/o. late Kolli Srinivasa Rao, Hindu, Minor, aged 13 years, Rest -do- (2nd respondent is being minor rep. by 1st respondent who is mother of 2nd respondent as natural guardian) ...Petitioners

And:

1) TATA Projects Ltd.,
Rep. by its General Manager SBU-(Power and Metals) Tata Projects Ltd., IOPP Noamundi, Tata Steel, West Singhbhum, Jharkand State-833217.

2) Kolli Swarna Kumari,
W/o. Late Kolli Thata Rao, Hindu, aged about 70 years,Permanent R/at D.No.9-98-1, Nimmagadda Vari Street, Gudlavalleru Village and Mandal, Krishna District, Presently R/at Gudivada ...Respondents

GENERAL NOTICE

The publication in general are hereby informed that the above named petitioners filed the above petition to issue Succession Certificate in favour of petitioners enabling them to grant schedule mentioned benefits from 1st respondent i.e., TATA Projects Ltd., Rep. by its General Manager the claim amount in their names, which are the family pension and educational aid as successors to deceased Kolli Srinvasa Rao, S/o. Late Kolli Tata Rao, Gudlavalleru Village, Gudivada Mandalam.The above matter stands posted to **02-05-2024.** Therefore, the public in general are hereby informed that if anyone having objections in the above matter, please appear before the Hon'ble Court on **02-05-2024** at **10.30 A.M**., and intimate the objections, failing which the matter will be decided exaparte in your absence.

(By the Order of the Hon'ble court)

M. RAJESH, M.A., LL.B
Advocate, Gudivada

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA.

E.P. No. 141/2022 in A.C.P. No. 240/2019

Between :
M/s Shriram Chits Pvt. Ltd.,
Governorpet Branch, Vijayawada...DHR
Vs
T.Satyanarayana & Others .... JDRs

To,

JDr.No.2 : S.Siva Rama Raju, S/o Satyanarayana Raju, Hindu, aged about 37 years, Designation, : Points Man, SCR Vijayawada, D.No. 42-2/1-98, 1st Line, Devi Nagar, Gandhi Nagar, Vijayawada.

పై నెంబరు E.P. లో DHR Company వారు JDr. 2 పై Decree బాకీని ఖర్చులతో రాబట్టుకొనుటకు U/Or R21 Rule 48 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై E.P.లో 2వ Jdrకు U/O R21 Rule48 CPC ప్రకారం నోటీసులు నిమిత్తం ది. 10-5-2024 నకు శ్రీ కోర్టువారు వాయిదాగా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు 2వ JDr. పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదాతేది : 10-5-2024

వేమూరి రవిశంకర్,
అడ్వకేట్, విజయవాడ.

//BY ORDER OF THE HON'BLE COURT//

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE AT MANGALAGIRI

I.A.No. 479 /2019 In 0.S.No.157/2018

Between:
Koduri Srinivasa Rao & 2 others ...Petitioners/Plaintiffs
AND
Koduri Rosaiah @ Narayana & 8 others Respondents/Defendants

Notice to
Smt. Sanagavarapu Radha Kumari W/o. Srinivasa Rao, R/o.d.No. 45-16-26, Kummarivari Street, Gunadala, VIJAYAWADA Urban
.. Respondent No.6/ Proposed Party No.6

As per the orders of this Hon'ble Court dt. 06-02-2024, the service of Notices as a part of substitute service of Notices by way of this paper publication duly served on you and the above said Hon'ble Court has been fixed the date 03-05-2024, at 10.30 am for your appearance before the said Hon'ble Court either you personally or through your representatives/ agents etc. or your legal advisor, on that day you shall appear without fail at 10.30 am before the said court, in case of your absence, the said Hon'ble Court will pass an appropriate orders against you. Hence it is informed for your appearance.

Venue : Senior Civil Judge Court at Mangalagiri,
Date : 03-05-2024
Time : at 10.30 am

Gopalarao Chilakalapudi
Advocate, Vijayawada
Mob: 98490 13899
Mob: 93940 68081

యథేచ్ఛగా నీటి చౌర్యం

- వెలవెలబోతున్న చెరువులు
- నిండుకుండలా చేపల చెరువులు
- చోద్యం చూస్తున్న అధికారులు

చేపల చెరువులకు తరలిస్తున్న నీరు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కంచె చేను మేసిన చందంగా నీటిపారుదల శాఖ అధికారులు పనితీరు తయారైంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన కృష్ణా జలాలు మచిలీపట్నం నియోజవర్గంలోని శివారు గ్రామాల వరకు మంచినీళ్ల రక్షిత మంచినీటి చెరువులకు నీరందించాలన్న దృఢ సంకల్పంతో గుక్కెడు నీటిని అందించడానికి ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారు. కానీ పర్యవేక్షించాల్సిన అధికారులే ఆమ్యామ్యాలకు అలవాటు పడి వెల కట్టలేని నీటిని కాసులకు కక్కుర్తి పడి బడా బాబుల చేపల, రొయ్యల చెరువులను సాగు చేసుకునేందుకు గేట్లు ఎత్తేశారు. ఇదంతా ఎక్కడో మారుమూల గ్రామం అయితే పరవాలేదు, సాక్షాత్తు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని ఈ దౌర్భాగ్య పరిస్థితి నెలకొనడం ఆయా శాఖల అధికారులు పనితీరు అద్దం పడుతుంది. రామరాజుపాలెం ఛానల్ నుంచి నాగులేరు మంచినీళ్ల కాలవకు నీరు సరఫరా జరుగుతుంది అయితే ఈ నీటిని ఈ కాల్వ నుంచి మెడికల్ కళాశాలకు, గరాలదిబ్బ గ్రామానికి ఉపయోగించుకోవడానికి గల పది రోజులుగా నీటిని సరఫరా చేస్తున్నారు.బందరు వెస్ట్ గరాలదిబ్బ పరిధిలోని సైఫిన్ ద్వారా మురుగు కాలువ (బొబ్బిలి వాలు) ప్రక్కగా వున్న పంట కాలువలోకి తరలిస్తున్నారు. ఈ నీటిని ఇదే అదునుగా భావించిన కొందరు విద్యుత్ మోటార్లు, డీజిల్ ఇంజన్లతో తోడేస్తున్నారు.కొందరు రైతులు రాత్రి పూట నిర్విరామంగా తోడుతుంటే ఇంకొందరు కలువలపై తిరిగే లస్కరుల సహాయంతో పగలు కూడా యథేచ్ఛగా తోడుతున్నారు. ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ కాసులు పోగేస్తున్నారని కొందరు రైతులు తెలుపుతున్నారు. అయితే జిల్లా కలెక్టర్ డికే బాలాజీ నీటి చౌర్యం జరగకుండా చూడాలని పంచాయితీ,రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో కమిటీలు కూడా వేశారు.కృష్ణ జలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా చెరువులకు తోడుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇదే అదును గా భావించిన క్రింది స్థాయి అధికారులు సిబ్బంది ఆమ్యామ్యాలకు పాల్పడి బడా బాబులు చెరువులకు నీటిని తోడుకునేందుకు తెరలేపారు.గ్రామాలలో నీరులేక అవస్థలు పడుతుంటే చేపల, రొయ్యల చెరువులకు నీటిని తోడుతున్న రైతులపై, ప్రోత్సహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఇరిగేషన్ డిఇ మురళీ మాట్లాడుతూ నీటి చౌర్యం జరుగుతున్న విషయం తమ దృష్టికి రాలేదని, విచారించి సంబధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: గత ఇరవై రోజుల ముందు మహిళ మృతదేహం విషయం మరువక ముందే మరో పురుషుని మృతదేహం పంట పొలాల్లో లభ్యం కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని చాగంటిపాడు గ్రామం పిల్లివానిలంక కృష్ణానది పాయలో ఖజానా లంకలో సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు ఉన్న గుర్తుతెలియని పురుషుని స్థానికులు గురువారం గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ విశ్వనాథ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. శరీరం మీద ఒక్క మొలతాడు మాత్రమే ఉందని, పది అడుగుల అడుగుల దూరంలో లుంగీ పడి ఉందని, సుమారు 7 నుండి 10 రోజుల మధ్యలో చనిపోయి ఉండొచ్చని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పదేళ్లుగా రాష్ట్రాభివృద్ధి శూన్యం : నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి సొంటి నాగరాజు

ప్రజాశక్తి-పెడన: గత పది సంవత్సరాలుగా టిడిపి, వైసిపి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు విమర్శించారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పక్కనే ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తీర ప్రాంతాలైన కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాలకు పైప్‌లైన్ ద్వారా ప్రతిరోజు తాగునీటి సరఫరా, మత్స్యకారులకు పలు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు పరిచేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని సముద్రతీర ప్రాంతాలైన బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో మరో వారం పది రోజుల్లో షర్మిల పర్యటించనున్నారని నాగరాజు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల సుధాకర్, ఆకురాతి జనార్ధన, జన్యావుల లీలాకృష్ణ, చోడవరపు అప్పారావు, మస్తాన్, రాగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా సాగిన ర్యాలీలు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ వైసిపి అభ్యర్థి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నామినేషన్ కోలాహలంగా జరిగింది. గురువారం స్థానిక శంకరమఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజేంద్రనగర్‌లో తన ఇంటికి చేరుకున్న కొడాలి నానికి భార్య, కుమార్తెలు హారతులు ఇచ్చిన అనంతరం నామినేషన్ ర్యాలీకి బయలుదేరారు. రైతులు ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్ల బండి మీద ర్యాలీగా బయల్దేరారు. మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, పెడన వైసిపి అభ్యర్థి ఉప్పాల రాములతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఏలూరురోడ్డు, నెహ్రూచౌక్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు మీదుగా స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్దకు చేరుకుంది. అనంతరం రిటర్నింగ్ అధికారి పద్మావతికి నామినేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), గొర్ల శ్రీను, పెయ్యల ఆదాం తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి:** వైసిపి పామర్రు నియోజకవర్గ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ పామర్రు ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవికి నామినేషన్ పత్రం గురువారం దాఖలు చేశారు. అనంతరం స్థానిక సెంటర్ బహిరంగ సభలో మాట్లాడారు. **గన్నవరం:** గన్నవరం వైసిపి అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ గురువారం భారీ జన సందోహం నడుమ మూడోసారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి గీతాంజలి శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, వంశీ సతీమణి పంకజశ్రీ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిసేలా సుబ్రహ్మణ్యం గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ధనేకుల మురళీమోహన్‌రావు, వింత సంజీవరెడ్డి, ఉప్పాల త్రిమూర్తులు, ఎస్‌కె మస్తాన్‌వలి, ముల్లంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ల గడువు ముగిసే సమయానికి మొత్తం ఇప్పటివరకు 23 మంది నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఒక్కరోజే 8 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు చెప్పారు. వైసిపి తరపున సింహాద్రి రమేష్‌బాబు 4, ఎన్డీఏ కూటమి నుండి మండలి బుద్ధ ప్రసాద్ 2, మండలి వెంకట్రామ్ 2, కాంగ్రెస్ పార్టీ నుండి అందే శ్రీరామ్ మూర్తి 2, ఇండిపెండెంట్‌గా నాదెండ్ల గిరిధర్ నాయుడు 2, సింహాద్రి వికాస్ ఒకటి, మతి పుష్పకుమార్ 2, వెంట్రప్రగడ ఆనంద్ కుమార్ 1, తానంకి చంటి 1, నీల మోహన్ రావు 1, అందే శ్రీవాణి 1, జై భారత్ భీమ్ పార్టీ తరపున సముద్రాల అంబేద్కర్ 1, భోజన సమాజ్ పార్టీ తరపున గుంటూరు నాగేశ్వరరావు 1, పిరమిడ్ పార్టీ తరపున వెంకట నాంచారయ్య 1, ఇండిపెండెంట్ బోయిన బుద్ధ ప్రసాద్ 1 సెట్ నామినేషన్లు వేసినట్లు తెలిపారు. అవనిగడ్డలోని ఎన్నికల నామినేషన్లు వేసే కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. గడువు ముగిసిందని రమేష్‌బాబు అనే అభ్యర్థి నామినేషన్ తిరస్కరించడంతో పాటు కార్యాలయం లోపల ఉన్న ఎమ్మెల్యే అనుచరులను బయటకు పంపని అధికారుల చర్యలను జనసేన, టిడిపి కార్యకర్తలు వ్యతిరేకించారు. అధికారుల సైతం అధికార పార్టీ తొత్తులుగా మారిపోయారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐ త్రినాథ్, ఎస్ఐ రమేష్ స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కొడాలి నాని ర్యాలీ

కైలే అనిల్‌కుమార్ నామినేషన్

పెనమలూరు కాంగ్రెస్ అభ్యర్థి సుబ్రమణ్యం ర్యాలీ

మలేరియా అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: దేశంలో 2027 నాటికి మలేరియా మరణాలు లేకుండా చేయడంతో పాటు 2030 సంవత్సరానికి మలేరియా కేసులు ఉండకూడదన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి అందరూ సహకరించాలని జిల్లా మలేరియా అధికారి బి.రామారావు అన్నారు. మలేరియా డే పురస్కరించుకుని ఉయ్యూరు అర్బన్ హెల్త్ సెంటర్, మండల ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉయ్యూరు, కాటూరు, ముదునూరులో మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాటూరు పీహెచ్సీ అధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ వ్యాధి వచ్చినత ‌ రువాత చికిత్స చేయించుకోవడం కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు అర్బన్ హెల్త్ సెంటర్ అధికారి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: వృద్ధాప్యంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పట్ల ప్రేమ, కరుణ, దయ చూపాలని పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ మహ్మద్ అసీఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. స్థానిక ఈడేపల్లిలోని జెఎన్‌కె ట్రస్ట్ వారి జెట్టి నరసింహం ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో విద్యాలయ విద్యార్థులు మార్కెట్ అనే ఈవెంట్ ద్వారా సంపాదించిన నగదుతో గురువారం వృద్ధులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.విజయ్‌కుమార్, డి.అరుణకుమారి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు ఆర్‌టిసి డిపో పరిధిలో ప్రయాణికుల సమస్యలు, సూచనల నిమిత్తం శుక్రవారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కెఎస్‌ఆర్ కె ప్రసాద్ తెలిపారు. 9959224796 సెల్ నెంబరుకు ఫోన్ చేసి ప్రజలు సూచనలు తెలియజేసి, సందేహాలు నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి : వైవిబి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణ పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యాకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఎన్నికల్లో కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరి, పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి బోడె ప్రసాద్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జంపన వీరశ్రీనివాస్, జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ ఖుద్దూస్, గుర్నాధరావు, కూనపరెడ్డి వాసు పాల్గొన్నారు.

యండకుదురులో బుద్ధప్రసాద్ ప్రచారం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం యండకుదురు గ్రామంలో జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ గ్రామంలో ఇంటింటికి తిరిగి జనసేనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఘంటసాల మండల కార్యదర్శి తుమ్మల చౌదరిబాబు, నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, దిరిశం వెంకటరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
26 ఏప్రిల్ 2024

పోలీస్ ఎలక్షన్ సెల్ పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: ఈసీఐ ఎన్.టి.ఆర్ జిల్లాకి పోలీస్ అబ్జర్వర్‌గా నియమించిన ప్రీతిందర్ సింగ్ గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని ఎలక్షన్ సెల్ ను సందర్శించి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, చెక్ పోస్ట్ లలో ఏవిధంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు, కేంద్ర బలగాలను ఏవిధంగా వినియోగిస్తున్నారు, రూట్ మార్చ్ ల వివరాలను, నామినేషన్ కేంద్రాల వద్ద తీసుకున్న చర్యల గురించి జిల్లా పోలీసు అధికారుల వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలేన్సు బందాల వివరాలను, ఈ.వి.ఎం.ల బద్రత గురించి, పోలింగ్ సమయంలో రూట్లలో మరియు పోలింగ్ కేంద్రాల వద్ద ఏ విధంగా బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నారు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు వాటి వద్ద ఏర్పాటు చేయు బందోబస్త్ వివరాలను కేంద్ర అబ్జర్వర్ అడిగారు. రాజకీయ పార్టీలపై నమోదైన కేసులు, ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలు తీరు, ఉల్లంఘనలపై తీసుకుంటున్న చర్యలను, ఇంటిగ్రేటెడ్ బోర్డర్ చెక్‌పోస్టులతో పాటు జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద నిఘా కార్యకలాపాల గురించి సూచనలు చేశారు.

కమ్యూనిస్టుల కంచుకోట నందిగామ

గన్నవరం నియోజకవర్గంలో 2,79,054 మంది ఓటర్లు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గన్నవరం తాసిల్దార్ ఎన్.ఎస్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీలతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్ పవన్ కుమార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి వివరాలు మీకు అందజేయడం జరిగిందని, అలాగే పోలింగ్ కేంద్రాల వారిగా మండలాల ఓటర్ సంఖ్యను మీకు అందజేశామని, దీని ప్రకారం ఈ రోజుకి నియోజకవర్గ వ్యాప్తంగా 2,79,054 మంది ఓటర్లు ఉన్నారని, విజయవాడ రూరల్ మండలంలో 88,878 మంది, గన్నవరం మండలంలో 74,382 మంది, బాపులపాడు మండలంలో 71,954 మంది, ఉంగుటూరులో 43,840 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఈ నెల 26 (రేపటి) తో ఇషఌ్య చేయడానికి గడువు ముగుస్తుందని, ఫెలిసిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఎలాట్ అయ్యాక రెండు రోజులు కార్యక్రమం నిర్వహించి వారికి ఓటింగ్ వెయ్యడానికి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ, సర్వీస్ ఓటర్ వివరాలు, మోడల్ పోలింగ్ కేంద్రాల గురించి వివరంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు మాట్లాడుతూ హెూమ్ ఓటింగ్ కి సంబంధించి ఎప్పటివరకు ఇషఌ్య చెయ్యటానికి గడువు ఉంది? ఎప్పుడు అప్లై చేసుకోవాలని అడగగా... ఈనెల 26వ తేదీ వరకు 85సంవత్సరాలు మించిన వారికి హెూమ్ ఓటింగ్ కు సమయం ఇచ్చామని, రేపు సాయంత్రం లోపుగా హెూమ్ ఓటింగ్ కి సంబంధించిన ఓటర్లు బి.ఎల్.ఓ లకు సమాచారం ఇస్తే వారికి హెూమ్ ఓటింగ్ కి అవకాశం కల్పిస్తామని తెలియచేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నాదెండ్ల మోహన్ (బిజెపి), తంగిరాల శ్రీనివాస్ (టిడిపి), నీలం ప్రవీణ్ కుమార్ (వైయస్సార్సీపీ), వెలగా నరశింహారావు (సిపియం), ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఏ.ఎస్.ఆర్ గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులకు నేరుగా ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: సాధారణ ఎన్నికల నేపథ్యంలో సీ-విజిల్ తదితర మార్గాల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి, పరిష్కరించడం జరుగుతోందని.. అదే విధంగా జిల్లా ఎన్నికల పరిశీలకులను నిర్దిష్ట సమయాల్లో నేరుగా కలిసి ఆయా అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు, ఫిర్యాదులు అందించవచ్చని, అదే విధంగా విషయ తీవ్రతనుబట్టి ఫోన్ నంబర్లలోనూ సంప్రదించొచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.తిరువూరు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాలకు మంజూ రాజ్‌పాల్... అదే విధంగా మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు నరీందర్ సింగ్ బాలి జనరల్ అబ్జర్వర్‌గా వచ్చినట్లు వెల్లడించారు. ఈ సాధారణ పరిశీలకులు పోలింగ్ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మునిసిపల్ గెస్ట్ హౌస్, నందమూరి రోడ్డు, బందావన్ కాలనీ, లబ్బీపేట, విజయవాడలో అందుబాటులో ఉంటారని.. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు, విజ్ఞాపనలు సమర్పించవచ్చన్నారు. అదే విధంగా మంజూ రాజ్‌పాల్ 81215 26777 నంబర్లోనూ, నరీందర్ సింగ్ బాలి 91548 83009 నంబర్లోనూ అందుబాటులో ఉంటారని, విషయ తీవ్రతను బట్టి ఫోన్లో సంప్రదించవచ్చని తెలిపారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్‌బీ తిరువూరు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ శర్మబీ విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు మదన్ కుమార్ మధ్యాహ్నం 4 గంటల నుంచి 5 గంటల వరకు పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం ఎదురుగా, బందర్ రోడ్డు, విజయవాడలో అందుబాటులో ఉంటారన్నారు. అదే విధంగా వి.జస్టిన్ 81214 90777 నంబర్లోనూ, సౌరభ్ శర్మ 81214 05777, మదన్ కుమార్ 91548 83050 నంబర్లోనూ అందుబాటులో ఉంటారని తెలిపారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ ప్రీతీందర్ సింగ్ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు పోలీస్ గెస్ట్ హౌస్, నియర్ అమెరికన్ హాస్పిటల్ ట్రాఫిక్ జంక్షన్, బందర్‌రోడ్డు, విజయవాడలో అందుబాటులో ఉంటారని.. అదే విధంగా 91548 83014 నంబర్‌లో సంప్రదించవచ్చని వివరించారు. ఎన్నికల పరిశీలకులు క్షేత్రస్థాయిలోనూ పర్యటిస్తారని.. ఆ సమయాల్లోనూ ప్రజలు నేరుగా కలిసి తమ ప్రాధాన్య అంశాలను తెలియజేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు వివరించారు.

భళే చిత్రాలు

సకుటుంబ సపరివార సమేతంగా...

ప్రజాశక్తి-ఘంటసాల: ఎన్నికల తేదీ దగ్గర పడుతుండటంతో అనుచర గణంతో మాత్రమే కాకుండా సకుటుంబ బంధుమిత్ర సపరివారంగా ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. తెల్లవారింది మొదలు... అభ్యర్థులతో పాటు వారి గెలుపే లక్ష్యంగా కుటుంబ సభ్యులు ప్రచారపర్వంలో పరుగులు తీస్తున్నారు. ఘంటసాల మండలం మల్లాయి చిట్టూరు, పూషడం గ్రామాల్లో అవనిగడ్డ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు కుమార్తెలు సింహాద్రి నిశ్చల, డాక్టర్ సహజ, అల్లుడు డాక్టర్ తన్నీరు రంగనాధు గురువారం రాత్రి స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత చిట్టూరులోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

టిడిపి, కాంగ్రెస్ ఎంఎల్ఎలకు నాలుగు మంత్రి పదవులు

మూడుసార్లు గెలిచిన వసంత నాగేశ్వరరావు

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉంది. ఈ నియోజకవర్గ తొలి ఎంఎల్ఎ కమ్యూనిస్టు నాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు. 1955లో నందిగామ నియోజకవర్గం ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1952లో కంచికచర్ల నియోజకవర్గంలో నందిగామ వుండేది. కంచికచర్ల నియోజకవర్గం తొలి ఎంఎల్ఎగా కమ్యూనిస్టు నాయకుడు వాసిరెడ్డి రామారావు ఉన్నారు. కమ్యూనిస్టుల పాలనలో నందిగామ నియోజకవర్గం ఎంతో అభివద్ధి చెందింది. ముళ్లపొదలు, కాలి బాటగా ఉన్న మారుమూల గ్రామాలకు డొంక రోడ్లు వేశారు. కరెంట్ లేక చీకటిగా ఉన్న గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. పాదచారులకు విశ్రాంతి గదులు, ప్రజల దాహార్తి తీర్చడానికి తాగునీటి బావులు ఏర్పాటు చేశారు. వ్యవసాయానికి నిరంతరం సాగునీరు అందేలా కుంటలు తీయించారు.

1955లో సిపిఐ తరపున పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ తరపున కొత్తూరు వెంకటేశ్వర్లు పోటీ చేయగా, పిల్లలమర్రి 218 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1962లో సిపిఐ తరపున పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ తరపున బండి తిరుపతయ్య పోటీ చేయగా, పిల్లలమర్రి మరోసారి 1,723 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1967లో కాంగ్రెస్ పార్టీ తరపున అడుసుమల్లి సూర్యనారాయణ, సిపిఐ తరపున పాటిబండ్ల కోదండ రామయ్య పోటీ చేయగా, సూర్యనారాయణ 7,731 ఓట్ల ఆధిక్యతతతో గెలుపొందారు. 1972లో కాంగ్రెస్ తరపున వసంత నాగేశ్వరరావు, స్వతంత్ర అభ్యర్థిగా వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ పోటీచేయగా, వసంత 16,191 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ తరపున ముక్కపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ ఐ తరపున గుదే మధుసూదన్ రావు పోటీ చేయగా, ముక్కపాటి 7,278 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1983లో టిడిపి తరపున వసంత నాగేశ్వరావు, కాంగ్రెస్ ఐ తరపున ముక్కపాటి వెంకటేశ్వరరావు పోటీ చేయగా, వసంత 10,498 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1985లో టిడిపి తరపున వసంత నాగేశ్వరరావు, కాంగ్రెస్ తరపున బొబ్బిళ్ళపాటి శ్రీ గోపాలకష్ణ సాయి పోటీ చేయగా, వసంత మరోసారి 1,938 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ ఐ తరపున ముక్కపాటి వెంకటేశ్వరరావు, టిడిపి తరపున మల్లెల పుల్లయ్య బాబు పోటీ చేయగా, ముక్కపాటి 2,413 ఓట్లతో గెలుపొందారు. 1994లో టిడిపి తరపున దేవినేని వెంకటరమణ, కాంగ్రెస్ తరపున బొబ్బిళ్ళపాటి శ్రీ గోపాల కష్ణ సాయి పోటీచేయగా, వెంకటరమణ 10,251 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1999లో టిడిపి తరపున దేవినేని ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ తరపున వసంత వెంకట కష్ణ ప్రసాద్ పోటీ చేయగా, ఉమామహేశ్వరరావు 23,511 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 2004లో టిడిపి తరపున దేవినేని ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ తరపున వసంత నాగేశ్వరరావు పోటీ చేయగా, ఉమామహేశ్వరరావు 4,285 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆ తర్వాత ఈ నియోజకవర్గాన్ని ఎస్‌సిలకు రిజర్వు చేశారు. దీంతో 2009లో టిడిపి తరపున తంగిరాల ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ తరపున వేల్పుల పరమేశ్వర రావు పోటీ చేయగా, ప్రభాకరరావు 5,215 ఓట్లతో గెలుపొందారు. 2014లో తంగిరాల ప్రభాకర్ రావు టిడిపి తరపున, మొండితోక జగన్మోహన్ రావు వైసిపి తరపున పోటీ చేయగా, ప్రభాకరరావు 6,074 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రభాకర్‌రావు ఆకస్మిక మరణంతో 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి తరపున ప్రభాకరరావు కుమార్తె తంగిరాల సౌమ్య, కాంగ్రెస్ తరపున బోడపాటి బాబురావు పోటీ చేయగా, సౌమ్య 74,827 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019లో వైసిపి తరపున మొండితోక జగన్ మోహన్ రావు, టిడిపి తరపున తంగిరాల సౌమ్య పోటీపడ్డారు. మొండితోక జగన్మోహనరావు 10,881 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

నందిగామకు నాలుగు సార్లు మంత్రి పదవులు

నందిగామ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు నాలుగు సార్లు మంత్రి పదవులను పొందారు. 1983లో టిడిపి తరుపున గెలిచిన వసంత నాగేశ్వరరావు హోంశాఖ, 1985లో మళ్లీ ఆయన గెలిచినప్పుడు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. 1989లో గెలిచిన ముక్కపాటి వెంకటేశ్వరరావు మార్కెటింగ్ శాఖ మంత్రిగా వ్యవహరించారు. 1994లో గెలిచిన దేవినేని వెంకటరమణ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. నందిగామకు నాలుగు సార్లు మంత్రి పదవులు దక్కినా ప్రజలు ఆశించిన స్థాయిలో నియోజకవర్గం అభివృద్ధి జరగలేదు. నాటి నుండి నేటివరకు ప్రజలకు పూర్తిగా స్థాయిలో మౌలిక సదుపాయాలు లేవు. ప్రజలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. నియోజకవర్గం చెంతనే కష్ణా నది, మున్నేరు, వైరా ఉపనదులు ఉన్నా శాశ్వత రక్షిత మంచినీటి పథకాలు నిర్మించటంలో పాలకులు విఫలమయ్యారు. వ్యవసాయ భూములకు సాగునీటి కొరత తీవ్రంగా ఉంది. ఎత్తిపోతల పథకాలను నిర్మించినా వాటి నిర్వహణలో విఫలమవుతున్నారు. సాగునీరు అందక, పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామాలలో వైద్య సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.

రాజకీయంగా చైతన్యం

రాజకీయంగా నందిగామ నియోజకవర్గం ఎంతో చైతన్యవంతమైనది రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. 1955లో తొలిసారిగా నందిగామ నియోజకవర్గం ఏర్పడింది. ఈ నియోజకవర్గంలో నందిగామ పట్టణంతోపాటు నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు మండలాల్లో 69 గ్రామాలున్నాయి. 222 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. నందిగామ మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో నందిగామ నియోజకవర్గం పరిధిలోకి 13, జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోకి 10 గ్రామపంచాయతీలు వస్తాయి. 718.53 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో నియోజకవర్గం ఉంది. నియోజకవర్గ జనాభా 2,93,970. పురుషులు 1,35,764 మంది, మహిళలు 1,58,206 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 2,05,480 మంది, వీరిలో పురుషులు 99,398 మంది, మహిళలు 1,06,076 మంది, ఇతరులు ఆరుగురు ఉన్నారు.

భౌగోళిక పరిస్థితులు: తూర్పున తెలంగాణ సరిహద్దు గ్రామమైన దేశినేని పాలెం, పడమర కృష్ణానది, ఉత్తరం జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని తోటచర్ల గ్రామం, దక్షిణం మైలవరం నియోజకవర్గ పరిధిలోని దొనబండ గ్రామం.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
		(కంచికచర్ల)			
1952	వి.రామారావు	సిపిఐ	కె.వెంకటరత్నం	కాంగ్రెస్	9,530
1955	ఎం.రామయ్య	కాంగ్రెస్	వి.రామారావు	సిపిఐ	1,690
		(నందిగామ)			
1955	పి.వెంకటేశ్వర్లు	సిపిఐ	కె.వెంకటేశ్వర్లు	కాంగ్రెస్	218
1962	పి.వెంకటేశ్వర్లు	సిపిఐ	బి.తిరుపతయ్య	కాంగ్రెస్	1,723
1967	ఎ.సూర్యనారాయణ	కాంగ్రెస్	పి.కోదండరామయ్య	సిపిఐ	7,731
1972	వసంత నాగేశ్వరరావు	కాంగ్రెస్	వి.ఎస్.ప్రసాద్	ఇండి	16,191
1978	ఎం.వెంకటేశ్వరరావు	జనతా	జి.మధుసూదనరావు	కాంగ్రెస్	7,278
1983	వసంత నాగేశ్వరరావు	టిడిపి	ఎం.వెంకటేశ్వరావు	కాంగ్రెస్	10,498
1985	వసంత నాగేశ్వరరావు	టిడిపి	బిజికె.సాయి	కాంగ్రెస్	1,938
1989	ఎం.వెంకటేశ్వరరావు	కాంగ్రెస్	ఎం.పుల్లయ్యబాబు	టిడిపి	2,413
1994	దేవినేని వెంకట రమణ	టిడిపి	బిజికె.సాయి	కాంగ్రెస్	10,251
1999	దేవినేని ఉమామహేశ్వరరావు	టిడిపి	వివి.కృష్ణప్రసాద్	కాంగ్రెస్	23,511
2004	దేవినేని ఉమామహేశ్వరరావు	టిడిపి	వసంత నాగేశ్వరరావు	కాంగ్రెస్	4,285
2009 (ఎస్‌సి)	తంగిరాల ప్రభాకరరావు	టిడిపి	వి.పరమేశ్వరరావు	కాంగ్రెస్	5,215
2014	తంగిరాల ప్రభాకరరావు	టిడిపి	మొండితోక జగన్మోహనరావు	వైసిపి	6,074
2014 (ఉ.ఎ.)	తంగిరాల సౌమ్య	టిడిపి	బి.బాబూరావు	కాంగ్రెస్	74,827
2019	మొండితోక జగన్మోహనరావు	వైసిపి	తంగిరాల సౌమ్య	టిడిపి	10,881

కమ్యూనిస్టుల హయాంలోనే పేదలకు ఇళ్లపట్టాలు

సిపిఎం 'సెంట్రల్' అభ్యర్థి సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: పేదల ఇళ్ల కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదని, గతంలో కార్పొరేటర్‌గా స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు 40 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఎం, కమ్యూనిస్టులకే దక్కిందని ఇండియా వేదిక బలపరిచిన సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు అన్నారు. గురువారం 25వ డివిజన్ అరండల్‌పేట, కూర్మయ్య వంతెన సెంటర్ ప్రాంతాల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ స్థానిక సమస్యలను ప్రజల వద్ద నుంచి తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మంచినీరు దుర్వాసన వస్తుందని, అవి కూడా సరిగా రావడం లేదని, చెత్త పన్ను భారం ఎక్కువైందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ దశాబ్దాలు గడిచినా సంజీవయ్య కాలనీ వాసులకు పట్టాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రాన్ని, నగరాన్ని ఇన్నాళ్లు పాలించిన పాలక పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు వారి సొంత ఆస్తులు పెంచుకున్నారే తప్ప, పేదలకు పట్టాలి ఇవ్వటానికి అభ్యంతరం చెబుతున్నారని ధ్వజమెత్తారు. నగర పరిధిలో కాలువ కట్టలపై స్టార్ హోటల్స్ బార్లు, పెద్ద బిల్డింగులు కట్టుకుంటున్నారని,పేదలకు మాత్రం అనేక వంకలు చెప్పి పట్టాలివ్వకుండా కాలయాపన చేయటం దుర్మార్గమని పేర్కొన్నారు. ధరలు పెంచిన మోడీతో జతకట్టిన టిడిపి, జనసేన నిత్యావసర ధరలు అరికడతామని చెప్పటం మరో పెద్ద మోసమన్నారు. అటు కేంద్రంలో బిజెపి ధరలు పెంచితే, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పన్నుల భారాలు వేసి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. విజయవాడ నగరంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఇతర ఇండియా వేదికలోని పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కెవి భాస్కరరావు మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేసే సిపిఎం అభ్యర్థికి ప్రతిఒక్కరూ ఓటు వేయడం ద్వారా తమ ఓటుకే విలువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు, మెడికల్ రిప్స్ మాజీ నాయకులు రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, మాజీ కార్పొరేటర్ కాజా సరోజా, నాయకులు వై.సుబ్బారావు, లక్ష్మణ, మహేష్, వెలగా శీను తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాబూరావు సతీమణ సునంద

బాబూరావు సతీమణి ప్రచారం

అజిత్ సింగ్‌నగర్: సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు సతీమణి చిగురుపాటి సునంద గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి బాబూరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఆంధ్ర మాల్యాద్రి, మన్యం నాగార్జున, మురారి, దుర్గ, ఫాతిమా, భాగ్యమ్మ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రఘు

పేదలు బాగుండాలంటే కమ్యూనిస్టులను గెలిపించండి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రఘు

ప్రజాశక్తి-గన్నవరం

పేదలు బాగుండాలంటే ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరిచిన కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మండలంలోని బీబీ గూడెం, చిక్కవరం, గొల్లనపల్లి, గోపవరపు గూడెం, కొండపావులూరు, పురుషోత్తపట్నం, వియన్.పురం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్డీఏలో చేరి రాష్ట్రానికి ద్రోహం చేశారని, మోదీతో జతకట్టి ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నిస్తుండగా పరోక్షంగా వైసిపి, ప్రత్యక్షంగా టిడిపి, జనసేన పార్టీలు మద్దతు పలకడంపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు చెత్త పన్ను రద్దు చేస్తామని, ఇంటి పన్నులు తగ్గిస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చేసిన వాగ్దానాలలో చిత్తశుద్ధి కొరవడిందన్నారు. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను, చెత్త పన్ను, విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెట్టిందే మోడీ ప్రభుత్వమని, దాన్ని గుడ్డిగా అమలు చేసింది వైసీపీ అని మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. మెట్ట ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు పోలవరం కాలవపై మోటార్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు. అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి, టిడిపి నాయకులు ఒకరినొకరు తిట్టుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. మట్టి, ఇసుక మాఫియాను పోషించింది జగన్ ప్రభుత్వమని పండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, బడుగు మరియదాసు, పిల్లి మహేష్, కళ్లం రాంబాబు, రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు, నల్లూరి ధర్మారావు, శ్రీమన్నారాయణ, మురళి, పల్లగాని సాంబయ్య, కెవిపిఎస్ నాయకులు మిరప నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు సిహెచ్ జయరావు, కరిముల్లా, బివి శ్రీనివాసరావు, శివాచారి, సిపిఐ నాయకులు కాట్రగడ్డ జోషి, విజయరావు, శోభన చలపతిరావు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాతపాడులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం

విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామంలో గురువారం సాయంత్రం టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ సోదరుడు యార్లగడ్డ సతీష్, భార్య లక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి వెంకట్రావ్ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ను రూ. 4వేలకు పెంచడంతోపాటు ఏప్రిల్, మే,జూన్ నెలలకు సంబంధించిన బకాయిని కూడా జులై నెల పించిన్ తోపాటు ఇస్తామని ఈమేరకు టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇవ్వాల్సిన పింఛన్లు ఇవ్వనియ్యకుండా ఈ ప్రభుత్వం అడ్డుకుందని ఆరోపించారు. మరో రెండు నెలల్లో అభివద్ధి ప్రభుత్వం వస్తుందని తదుపరి ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గ అభివద్ధి కోసం అహర్నిశలు పరితపిస్తున్న తన సోదరుడు వెంకట్రావ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీ చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ జనసేన మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు అయిన తాగునీరు మజ్జిగ ప్యాకెట్లు అలానే ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్లు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు లాంటి కనీస సౌకర్యాలు అధికారులు కల్పించాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు అన్నారు. గురువారం మండలంలోని చీమలపాడు గ్రామ సమీపంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ కూలీలు తమకు కనీస సౌకర్యాలైన మంచినీళ్లు కూడా అందుబాటులో ఉండటం లేదని అలానే రోజుకు రూ.200లు కూడా చెల్లించటం లేదని నాలుగు వారాలకు ఒకసారి కూడా చేసిన పనులకు డబ్బులు రావడం లేదని ఆనందరావు దృష్టికి తీసుకెళ్లారు. కూలీలకు కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు పూటలా పని విధానాన్ని తగ్గించాలని ఆయన అన్నారు.

దేవస్థానంలో ఎసి గదులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం ఎన్‌సి బిల్డింగ్ ఎసి, నాన్ ఎసి యాత్రికుల వసతి గదులు కమీషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుత అద్దె రుసుములు నాన్ ఏసి రూమ్స్ రూ.400 నుండి రూ. 800లకు, ఎసి రూమ్స్ రూ.800 నుండి రూ.1500లకు పెంచినట్లు తెలిపారు. పెంచిన అద్దె రేట్లు మే 1వ తేదీనుండి అమలులోకి వస్తాయని యాత్రికులు గమనించాలని దేవస్థాన ఇఒ శిరపరపు హేమలత దేవి తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు ఏప్రిల్ మాసానికి పౌష్టికాహారాన్ని కర్లపాటి శ్రీదేవి జన్మదిన సందర్భంగా గురువారం ట్రస్ట్ కార్యాలయంలో అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం రూ.6 వేల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు. శ్రేయస్సు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం అసెంబ్లీ నియోజక వర్గాలకు సాధారణ అబ్జర్వర్‌గా నియమితులైన ఐఎఎస్ అధికారి నరీందర్ సింగ్ బాలి, వ్యయ పరిశీలకులు మదన్ కుమార్ గురువారం పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వెంకటేశ్వర్లును నామినేషన్‌ల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ సింగ్ బాలి మాట్లాడుతూ జగ్గయ్యపేటలో నామినేషన్ కార్యక్రమం ప్రశాంతంగా జరుగుతుందని, జగ్గయ్యపేట పరిసర ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న ఐదు చెక్ పోస్టలలో మద్యం, నగదును ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నిమ్రా ఫార్మసీ కళాశాలలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హెూండా కంపెనీ ప్రతినిధి ఫణి కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా ప్రమాదాలను నివారించేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణం చేసి తల్లిదండ్రులకు కోత మిగల్చడం సరికాదని కోరారు.మైనర్ బాల బాలికలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.జనార్ధన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ఎందరో విద్యార్థులు భవిష్యత్తు కోల్పోతున్నారని, రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ సలామ్ గౌస్, ప్రొఫెసర్ రవి కుమార్, ప్రోగ్రామ్ సమన్వయ కర్త చేరుకూరి విద్యులత పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గానికి సంబంధించి ఆఖరి రోజు 13 నామినేషన్లు వచ్చినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్వో కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ నరేంద్ర సింగ్ బాలితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం 25 మందికి గానూ 39 నామినేషన్లు వచ్చాయని శుక్రవారం స్క్రూట్నీ చేసి నామినేషన్ల జాబితాను ప్రకటిస్తామని, 29న విత్ డ్రాలు ఉంటాయని అన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : చివరి రోజు 11 నామినేషన్లు దాఖలయినట్లు తిరువూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మాదవి తెలిపారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా గయాసుద్దీన్ (ఐజా) నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) గురువారం తన నామినేషన్ వేశారు. పాల ఫ్యాక్టరీ సమీపంలోని సాయిరాం థియేటర్ వద్ద నుంచి ప్రారంభమైన గయాసుద్దీన్ ర్యాలీ చిట్టినగర్ సెంటర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదగా రథం సెంటర్ వరకు సాగింది. ఈ ర్యాలీలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి మొత్తం 39 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గంనకు ఆఖరి రోజు గురువారం 11 నామినేషన్లు అందినట్లు తెలిపారు.

చివరి రోజు భారీగా 16 నామినేషన్లు స్వీకరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రిటర్నింగ్ అధికారి (83 ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం నందిగామ), రెవెన్యూ డివిజన్ అధికారి నందిగామ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా రిటర్నింగ్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ ఎ.రవీంద్రరావు గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. ఈ నామినేషన్ ప్రక్రియలో 16 నామినేషన్లు స్వీకరించారు.

కాంగ్రెస్ అభ్యర్థి మందా వజ్రయ్య నామినేషన్

ప్రజాశక్తి - నందిగామ : ఇండియా వేదిక, సిపిఎం, సిపిఐ వామపక్షాలు బలపరచిన కాంగ్రెస్ పార్టీ నందిగామ అసెంబ్లీ అభ్యర్థి మందా వజ్రయ్య గురువారం అట్టహాసంగా, ఊరేగింపుగా తరలి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బెళ్లపాటి గోపాల కష్ణ సాయి, పాలేటి సతీష్, సిపిఎం నాయకులు చనుమ్మెలు సైదులు, సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు,బత్తుల వెంకటేశ్వరరావు, ఉప్పు శ్రీను, వేల్పుల ఎసోబు, లాల్ సలామ్, హనీఫా, సిపిఐ నాయకులు చుండూరు సుబ్బారావు, చామంతి, కాంగ్రెస్ నాయకులు గింజుపల్లి అనిల్, సత్యవతి పాల్గొన్నారు.

ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నామినేషన్ సందర్భంగా గురువారం పట్టణంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని పాతపేట గడ్డ వద్ద నుండి భారీ జన సమూహంతో ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు భారీ ర్యాలీగా చేరుకుని బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయానికి ఎన్‌టిఆర్ టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, విజయవాడ టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని), జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతో కలిసి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

జగ్గయ్యపేట అభ్యర్థి శ్రీరాం నామినేషన్

నామినేషన్‌కు వెళ్తున్న నందిగామ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రయ్య

ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసేందుకు వెళ్తున్న గయాజుద్దీన్

ప్రచారాలు ముమ్మరం

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు గురువారం కంచికచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మోడల్ కాలనీలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. 5 ఏళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్ రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. నందిగామలో గత పాలకులు అభివృద్ధి చేయకుండా దోచుకున్నారు. మరోసారి దోచుకోటానికి వస్తున్నారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందన్నారు. నందిగామలో 5 ఏళ్లలో అభివద్ధి చేశామన్నారు. ఎవరు ప్రజలకోసం పనిచేస్తారో బేరిజు వేసుకొని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నందిగామను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అద్యక్షుడు వేమా సురేష్ బాబు, నాయకులు కాలవ పెదబాబు, నంబూరు పెదబాబు, గురయ్య తదితరులు పాల్గొన్నారు.

కేశినేని చిన్ని, సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ విజయవాడ పార్లమెంటు కూటమి ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాథ్ (నాని) పేర్కొన్నారు. గురువారం నందిగామ పట్టణం ముక్కపాటి నగర్‌లో కూటమి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ అభ్యర్థి శివనాథ్ (చిన్ని) ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి తిరిగి కరప త్రాలను పంచుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. చిన్ని మాట్లాడుతూ 9వ వార్డులో ప్రజలు చూపించే ఆదరణ వస్తుంటే భారీ మెజారిటీరి ఈ వార్డు నుంచి రాబోతుందన్నారు.

విశ్వసనీయతతో పనిచేస్తా: స్వామి దాస్

ప్రజాశక్తి - గంపలగూడెం : తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు తెలిపారు. దాస్ గురువారం మండలంలోని లింగాల సుబ్బాల ఆర్లపాడు తదితర గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిదాసు ఓటర్లను ఉద్దేశించి పలు గ్రామాల్లో ప్రసంగిస్తూ, అందరిలా రాజకీయాలు చేయనని, ప్రజలకు చేరువలో ఉండి పనిచేస్తానని చెప్పారు. అబద్ధాలు చెప్పడం చాతరాదన్నారు. ఎన్నికల్లో తనపై ఎక్కడినుండో వలస పక్షులను తెచ్చి పోటీ చేయిస్తున్నారని చెప్పారు. అటువంటి పక్షులను ప్రజలు ఆదరించరని అన్నారు. స్వామి దాసు సతీమణి తన విజయాన్ని కాంక్షిస్తూ దుందిరాలపాడు గ్రామంలో పర్యటించి, ఓట్లను అర్థించారు.

కులాల మధ్య చిచ్చుపెడుతున్న కూటమిని ఓడించాలి - సీపీఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రశాంతంగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలో తన స్వార్థ రాజకీయాల కోసం బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు పొందాలని ప్రయత్నిస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను ప్రజలు ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. జి.కోటేశ్వరరావు గురువారం 49, 50 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ కులాల వారీగా, మతాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలను చీల్చి ఓట్లు పొందాలని కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు పన్నుల భారం లేని, వివక్ష లేని పారదర్శక పాలన కోసం ఇండియా వేదిక బలపరిచిన కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పేదలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే రూపాయికే టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని మభ్య పెట్టి ఓట్లు దండుకుని ఐదేళ్లలో ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని చెప్పారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నక్కా వీర భ ద్రరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గమ్మ, సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, కొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో పశ్చిమ సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావు ప్రచారం

కేశినేని నాని, ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు, మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎవ్వరూ నమ్మవద్దని వైసిపి విజయవాడ ఎం.పి అభ్యర్థి కేశినేని నాని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వైసిపి 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్లా రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ వైసిపి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో కలిసి విజయవాడ వైసిపి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వసంత కృష్ణ ప్రసాద్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని ఫెర్రి డౌన్‌లో గురువారం టిడిపి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు విజయాన్ని కాంక్షిస్తూ సతీమణి శిరీష విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం సాయంత్రం స్థానిక పార్టీ నాయకులు మహిళలతో కలిసి ఎన్డీఏ కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నందిగామలో టిడిపి ప్రచారం

గంపలగూడెంలో తిరువూరు వైసిపి అభ్యర్థి స్వామిదాస్ ప్రచారం

అభ్యర్థుల ప్రచారాల హోరు

పెదపారుపూడిలో టిడిపి ప్రచారం

వర్లకు ఒక అవకాశం ఇవ్వండి : చలసాని

ప్రజాశక్తి - పెదపారుపూడి : టిడిపి పామర్రు నియోజకవర్గ బిజెపి జనసేన పార్టీల కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజాకు ఒక్క అవకాశం కల్పించాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి కోరారు. మండలంలోని వెంట్రప్రగడ శివారు లక్ష్మీపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించే భాగంగా సూపర్ సిక్స్ పథకాలతో పాటు మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాలను కలిగిన బ్రోచర్లను ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, రాచూరి ప్రభుదాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - కోడూరు : అవనిగడ్డ ఎన్డీయే కూటమి అభ్యర్థి మండలి బుద్దప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గెలుపు కోసం ఆయన కుమార్తె అవనిజ, కోడలు సాయి సుప్రియ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోడూరు మండల పరిధిలోని హరిపురం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బుద్ద ప్రసాద్, వల్లభనేని బాలశౌరికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సింహాద్రి రమేష్ తనయుడి ప్రచారం

ప్రజాశక్తి - కోడూరు : కోడూరులోని ఒకటి, రెండు, మూడు వార్డులలో అవనిగడ్డ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, తనయుడు వికాస్ గురువారం విస్తృత ప్రచారం చేపట్టారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును వైసిపికి వేసి అవనిగడ్డ నియోజకవర్గంలో తనను మళ్ళీ ఎమ్మెల్యేగా, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ను ఎంపీగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

సింహాద్రి తనయుడు వికాస్ ప్రచారం

అవనిగడ్డ సంత మార్కెట్ వద్ద కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : బందరు జనసేన పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ నియోజకవర్గం అభ్యర్థి మండలి బుద్ద ప్రసాద్‌లను గెలిపించాలని కోరుతూ టిడిపి జనసేన కూటమి నాయకులు గురువారం అవనిగడ్డ సంత మార్కెట్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు బాలశౌరి బుద్ద ప్రసాద్ ఎన్నికల గుర్తైనా గాజు గ్లాస్ పై ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గుడివాక శేషుబాబు రాజనాల వీరబాబు కొల్లూరి వెంకటేశ్వరరావు బచ్చు రఘునాథ్ బండే రాఘవ అన్నపరెడ్డి రామదాసు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ చెన్నగిరి సత్యనారాయణ బడే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో గద్దె రామమోహన్ ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జగన్మోహన్ రెడ్డి పాలనలో డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యంతో ఎంతో మంది యువత జీవితాలు నాశనం చేశారని, జగన్ తన సొంత లాభం కోసం రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియాగా మార్చారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గురువారం ఉదయం 12వ డివిజన్ పండరీపురం నుంచి ప్రారంభించి ఫరూక్ నగర్, కరివేపాకు తోట, పప్పుల మిల్లు, అశోక్ నగర్, చౌదరి పేట, అయ్యప్పనగర్, కాకతీయ బజార్, యార్లగడ్డ అప్పారావు బజార్, మేలిమిగూరి బజార్, సంజయ్ గాంధీ కాలనీలతో పాటు పలు ఏరియాలలో గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, శాయన సత్యనారాయణ, మాకినీడు నీరజ, అబ్దుల్ ఖాలీక్, కామినేని రవి, అబ్దుల్ కరీమ్, సబ్బినేని సాంబశివరావు, మేదరమెట్ల నారాయణ, జక్కుల సుబ్బారావు, రాజేశ్వరి, తెనాలి అరుణ తదితరులు ఉన్నారు.

రెడ్డిగూడెంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో టిడిపి, పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ వసంత ధీమంత్ సాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

కుదపలో వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కుదప లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సర్పాల మణికంఠ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ – 2 పాటిబండ్ల శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న బోయిసత్యబాబు, తదితరులు

వీధికుక్కల బారి నుండి ప్రజలను కాపాడండి

50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజల్ని కరుస్తూ గాయాల పాలు చేస్తున్న వీధి కుక్కలని నియంత్రించాలని, గత రెండు రోజులుగా పీతల కనకయ్య వీధిలో వీధి కుక్క స్వైర విహారం చేస్తూ ఆ వీధిలో వెళ్లే ఏడుగురు పాదచార్లను తీవ్ర గాయాలపాలు చేసిందని సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వీధిలో నివాసం ఉంటున్న పసిపిల్లలు ప్రాణాలకి ముప్పుగా మారిందని, కుక్కల దాడిలో రెండు విడతలుగా గాయపడిన కొయ్య గంగాధరని 50వ డివిజన్ కార్పొరేటర్ బి. సత్యబాబు గురువారం పరామర్శించారు. ఈ విషయమై నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్కు, వెటర్నిటి డాక్టర్కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు నగరంలో అనేక చోట్ల వీధి కుక్కల బారిన పడి వందల సంఖ్యలో ప్రజలు గాయాలపాలు అవుతున్నారని, దీనివల్ల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా వస్తుందన్నారు. కావున వీధి కుక్కల్ని నియంత్రించే విధంగా నగరపాలక సంస్థ అధికారులు సక్రమమైన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పరామర్శించిన వారిలో స్థానిక సిపిఎం నాయకులు పి.రాజు, ఎ.జగదీష్ రెడ్డి, మీరావలీ తదితరులు ఉన్నారు.

వడదెబ్బకు వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎండవేడికి తట్టుకోలేక వడదెబ్బ తగిలి వృద్ధురాలు మృతి చెందింది. గంపల గూడెంలోని పడమట దళితవాడకు చెందిన కోట సీతమ్మ (62) ఎండవేడికి బయటికి ఎక్కడికీ వెళ్లలేదు. ఇంట్లోనే ఉన్న ఆమె బుధవారం మృతిచెందగా గురువారం అంత్య క్రియలు నిర్వహించారు. ఈ ఏడాది రోహిణికి ముందే వడగాల్పులు ప్రారంభం కావడం విశేషం.

నిత్యాన్నదానానికి రూ.3.60 లక్షలు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆలయంలో ప్రతిరోజూ జరిగే నిత్యాన్నదానానికి టి.నగర్, చెన్నైకు చెందిన పి.బాలకృష్ణ, కుటుంబ సభ్యులు రూ.3,60 లక్షలు విరాళం అందజేశారు. ఆలయ అధికారులను కలిసి దేవస్థానానికి అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

నేటి నుంచి కెఎల్‌యులో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సులలో ప్రవేశానికి ఈ నెల 26 వ తేదీ నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ తెలిపారు. కౌన్సిలింగ్ నిర్వహణ, ఏర్పాట్లు తదితర అంశాలపై నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి వడ్డేశ్వరంలోని యూనివర్సిటీ సి బ్లాక్‌లో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో కెఎల్ యూనివర్సిటీ నిర్వహించిన ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులు కూడా కౌన్సిలింగ్‌లో పాల్గొనవచ్చని ఆయన చెప్పారు. సుమారు ఒక లక్ష మంది విద్యార్థులు కెఎల్ ట్రిపుల్ ఈ ఎంట్రన్స్ పరీక్షలో అర్హత సాధించారని తెలిపారు. పది శాతం నుండి 100శాతం వరకు కెఎల్ యూనివర్సిటీలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గొల్లపూడిలో పారా మిలటరీ బలగాల కవాతు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ సిపి ఉత్తర్వుల మేరకు వెస్ట్ డివిజన్ ఏసిపి మురళీకృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ రూరల్ గ్రామమైన గొల్లపూడి ఏరియాలో పారా మిలిటరీ బలగాలు మరియు పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వెస్ట్ ఏసిపి మురళీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు స్వేచ్ఛగా వేసేవిధంగా చర్యలు చేపట్టామన్నారు. ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. రౌడీషీటర్లు, ఆకతాయిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గొల్లపూడిలో కవాతు చేస్తున్న పోలీసులు

టెర్మినల్ రోడ్డులో యువకుడి మృతదేహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ రోడ్డులో యువకుడి మృతదేహం గురువారం లభ్యమైంది. సంఘటనా స్థలంలో మద్యం సీసా, పురుగుల మందు, ఆధార్ కార్డు లభ్యం కావడంతో మృతుడు తిరువూరుకు చెందిన బాణావత్ గోపీకృష్ణ (34)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తిగా కుళ్లిన స్థితిలో మృతదేహం ఉంది. సంఘటనా స్థలానికి ఇబ్రహీంపట్నం పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. పది రోజుల క్రితం ముళ్ల పొదల్లో ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోడూరు : లారీ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన కోడూరు మండల పరిధిలోని వి.కొత్తపాలెం గ్రామం రైస్‌మిల్ వద్ద ప్రధాన రహదారి మీద బుధవారం రాత్రి జరిగింది. ఘటన వివరాలు తెలుసుకున్న కోడూరు ఎస్.ఐ పి.శిరీష సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా కోడూరు ఎస్సై శిరీష మాట్లాడుతూ అవనిగడ్డ కు చెందిన ఆత్మూరి సూర్య కన్నారావు లారీ తో కోడూరు నుంచి అవనిగడ్డ వెళుతుండగా వి.కొత్తపాలెం గ్రామంలోని రైస్‌మిల్ దగ్గరకు వచ్చిన సమయంలో విజయవాడకు చెందిన లంకె ధనచంద్రరావు (53) వింధ కార్యక్రమంలో పాల్గొని బైక్ పై తిరుగు ప్రయాణంలో ఉండగా ఒక్క సారిగా లారీ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో లంకె ధనచంద్రరావు అక్కడికక్కడే మృతి చెందారని వాహనాన్ని ఢీకొన్న లారీ యజమాని సూర్య కన్నారావు పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

మండలికి మద్దతు

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండలి బుద్ద ప్రసాద్‌కు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు తెలిపారు. గురువారం ఆయన బుద్ద ప్రసాదును వారి స్వగృహం వద్ద కలిసి అభినందించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎన్డీఏ కూటమికి బీసీ సంక్షేమ సంఘం తరఫున మద్దతు ప్రకటించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అందే జగదీష్ జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఉన్నారు.

బాధితులకు గృహం మంజూరు చేయాలి

ప్రజాశక్తి - అవనిగడ్డ : వైసీపీ ర్యాలీలో టపాసులు పడి కాలిపోయిన యాసం వెంకటేశ్వరరావు కుటుంబాన్ని గురువారం జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి మండలి బుద్ద ప్రసాద్ పరామర్శించారు. ర్యాలీలో ఉన్న వందలాదిమంది మంటలు ఆర్పేందుకు కనీసం ప్రయత్నం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే బాధితులకు ప్రభుత్వం సహాయం చేసి పక్కా గృహం మంజూరు చేయాలని బుద్ద ప్రసాద్ డిమాండ్ చేశారు.

చివరి రోజు పలువురు నామినేషన్లు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమంలో గురువారంతో నామినేషన్ల ఘట్టం ముగిసింది. పశ్చిమ నియోజకవర్గం నుండి శాసనసభ్యత్వానికి పలువురు అభ్యర్థులు ఆఖరి రోజు గురువారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థిగా పరాశ సురేష్ కుమార్, ఇండియా యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ అభ్యర్థిగా షేక్ కాసావలి, సమాజ వాది పార్టీ అభ్యర్థిగా రమణ ప్రసాద్ కోటమ, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కోచర్ల రమేష్ బాబు, మద్దిరాల భూషణ్ రాజు, షేక్ గయాజుద్దీన్ భవానీపురం లోని పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఈ కిరణ్మయికి తమ నామినేషన్లు దాఖలు చేశారు.

ఉపాధి హామీ పనుల్లో 7,500 మంది కార్మికులు

ప్రజాశక్తి - గంపలగూడెం: గురువారం మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచా యతీ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో 7,500 మంది కూలీలు పాల్గొ న్నట్లు ఎపిఒ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. పంటకా లవలు, పూడికతీత, తదితర పనులను నిర్వహించినట్లు చెప్పారు.

హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ, ఏప్రియల్ 25: ఈ వేసవి ప్రారంభం నుండి ఇప్పటివరకూ నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఆదివారం మజ్జిగ పంపిణీ సేవను చేపట్టిన హరివిల్లు

ఫౌండేషన్ , జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని రామా బాడీ బిల్డర్స్ వారి సహకారంతో ఆటోనగర్ లోని యు.సి.టీ సెంటర్ కూడలి వద్ద గురువారం మధ్యాహ్నం పాదచారులకు, వాహన చోదకులకు, కార్మికులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆటోనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ సభ్యుడు కూనపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ హరివిల్లు ఫౌండేషన్ వారు గత మూడు వారాలుగా చేస్తున్న మజ్జిగ పంపిణీ సేవను ప్రత్యక్షంగా చూసి తమ రామా బాడీ బిల్డర్స్ యజమానులైన కూనపురెడ్డి బ్రదర్స్ తరపున ఆటోనగర్ కి నిత్యం రాకపోకలు సాగించే వివిధ వర్గాల ప్రజలకు తమవంతుగా వేసవిలో ఇలా మజ్జిగ పంపిణీ చేయాలని ముందుకువచ్చామన్నారు. కూనపురెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ కోరికమేరకు ఫౌండేషన్ సభ్యులు ఆటోనగర్‌లో కూడా మజ్జిగ పంపిణీ చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి డా.శరత్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది తాము కూడా పదిమందికీ ఉపయోగపడే సేవ చెయ్యాలనే కోరిక ఉన్నా అందుకు తగ్గ సమయం, ప్రణాళిక లేకపోవడం వల్ల చేయలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి రాము, కె. మణికంఠ, పల్లా మహేష్, ఫౌండేషన్ సభ్యులు ఎమ్. బాలసూర్యనారాయణ, శ్రీదేవి, కిరణ్మయి, దాసరి వెంకటేష్, ఎమ్. వి. ఎస్. ఎన్. ప్రసాద్, అశోక్ సేవలనందించారు.

కాంగ్రెస్‌కు మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా మొహిద్దీన్ రాజీనామా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాంగ్రెస్ పార్టీకి విజయవాడ సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా మొహిద్దీన్ రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక

రాజీనామా పత్రం చూపుతున్న దృశ్యం

సభ్యత్వానికి, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మెంబర్ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. గురువారం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి పేరిట రాజీనామా లేఖ రాసి కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్లో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లంబాడి పేట వద్ద ఉన్న తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో తాము కష్టపడి పనిచేశానన్నారు. గతంలో వైసిపి సీటు ఇస్తానని మాట ఇచ్చి పొత్తుల కారణంగా సిపిఐకి సీటిచ్చి తనను అవమానించారని అన్నారు. త్వరలో వైసిపిలో చేరనున్నట్లు తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న సిపి రామకృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను విజయవాడ నగర నూతన పోలీస్ కమిషనర్ పి హెచ్ డి రామకృష్ణ దంపతులు

గురువారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఇఒ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

జెఇఇ మెయిన్స్ 2024 లో

సత్తా చాటిన పలు కళాశాలలు

బి.తన్విక

ఎ.సంపత్

పి.అస్మిత

నిత్యశ్రీ

నాగరాహుల్

ఉదయ్

శారద విద్యా సంస్థల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జెఇఇ – మెయిన్ 2024 ప్రవేశ పరీక్షా ఫలితాలలో మొగల్‌రాజపురంలోని శారద విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని శారద విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు తెలిపారు. మొగల్‌రాజపురంలోని విద్యా సంస్థ ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తమ విద్యార్థి బి.తన్విక 1140, ఎ.సంపత్ 1441, పి.అస్మిత 3690, బి.నిత్యశ్రీ 4630, కె.నాగ రాహుల్ ధృవ 5150, కె.ఉదయ బాలకుమార్ 6598 ర్యాంకులు సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు జెఇఇ మెయిన్స్ 2024 ప్రవేశ పరీక్షలో చక్కటి ప్రతిభ కనపరచారన్నారు. తమ కళాశాల కేవలం డేస్కాలర్స్ విద్యార్థులతోనే ఉత్తమ ఫలితాలను సాధించగలిగిందని తెలిపారు. తమ విద్యా సంస్థలకు చెందిన 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా సుమారు 350 మందికి పైగా విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించారని అన్నారు. ఇంత తక్కువ మంది విద్యార్థులతో ఇంత మంచి ఫలితాలను సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కష్టపడి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదా దేవి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్వైజర్ ఇ.యస్.ఆర్.కె. ప్రసాద్, జనరల్ మేనేజర్ జి.వి.రావు విద్యార్థులను అభినందించారు.

మణికంఠ

నిఖిలేష్

సాయి శివలోచన్

సతీష్ రెడ్డి

వెంకట తనిష్ రెడ్డి

శ్రీ చైతన్య రికార్డు స్థాయిర్యాంకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జెఇఇ మెయిన్స్ 2024 ప్రవేశ పరీక్షా ఫలితాలలో విజయవాడ శ్రీ చైతన్య విద్యార్థులు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో మొదటి ర్యాంకుతో పాటు పదిలోపు 1, 3, 6, 9 ర్యాంకులుసాధించి విజయభేరి మోగించారని శ్రీ చైతన్య విద్యా సంస్తల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ, తెలిపారు. ఎం.జి.రోడ్డులోని శ్రీ చైతన్య కళాశాల ప్రాంగణంలో గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరం నుండి 100 లోపు ఆరు ర్యాంకులు, 20వ ర్యాంకు టి. నిఖిలేష్, 21వ ర్యాంకు ఎ.వి.తనీష్ రెడ్డి, 68వ ర్యాంకు పి.సతీష్ రెడ్డి, 76వ ర్యాంకు టివిఎస్ఎస్ నాగభూషణం, ఎం.మణికంఠ పృధ్విరాజ్ 92వ ర్యాంకు, ఎం.సాయి శివ లోచన్ 93వ ర్యాంకుప సాధించినట్లు తెలిపారు. 93వ ర్యాంకు ఎం.సాయి శివ లోచన్‌తో పాటు ఆలిండియా ఓపెన్‌కేగటిరిలో 100 లోపు ఆరు ర్యాంకులు, 500 లోపు 30 ర్యాంకులులతో పాటు, 1000లోపు 55 ర్యాంకులు , 2వేల లోపు 104 ర్యాంకులు, 5వేలలోపు 180 ర్యాంకులు, 10వేలలోపు 277 ర్యాంకులు, కేవశం చేసుకున్నారని తెలిపారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి కారణం ఐపిఎల్ సూపర్ 60, సి 120, సి–ఐపిఎల్, ఐపిఎల్ ఐసి ప్రోగ్రామ్ అన్నారు.

'ఎస్ఆర్' అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గురువారం విడుదలైన జెఈఈ మెయిన్స్ రెండో విడత ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఎస్ఆర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభంజనం

ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల జిఎం, డిజిఎం, తదితరులు

సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించిన మూడో సంవత్సరంలోనే 412 మంది నిట్ కళాశాలలో అడ్మిషన్స్ పొందారని కళాశాల అధినేత తెలిపారు. విజయవాడలోని గుంటుపల్లి కాలేజీ విద్యార్థి సాత్విక్ రెడ్డి జాతీయ స్థాయిలో 42వ ర్యాంకు, సాయి రోహిత్ 4006వ ర్యాంకు, ఎస్ఆర్ భవానీపురం కాలేజీ విద్యార్థి జి.నవీన్ కృష్ణ 385వ ర్యాంకు, ఎస్ఆర్ సిద్ధార్థ నగర్ కాలేజీ విద్యార్థి గురు వెంకట కృష్ణ 4,852 వ ర్యాంకు, ఎస్ఆర్ గొల్లపూడి కాలేజీ నవనీత్ 1330 వ ర్యాంకులు సాధించారు. విజయవాడలోని అన్ని బ్రాంచీల్లో 73 మంది విద్యార్థులు నిట్‌లో సీట్లు సాధించడం గర్వంగా ఉందని ఎస్ఆర్ కళాశాల జిఎం రాజేంద్ర ప్రసాద్, డిజిఎం జె.వి.రమణ తెలిపారు. ఈ ర్యాంకులు సాధించటం పట్ల విద్యార్థులను, అధ్యాపకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ అరవింద్, జోనల్ ఇన్‌ఛార్జి కృష్ణారావు కొమ్మెర మహేందర్ రెడ్డి, నాగరాజు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరువూరు విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - తిరువూరు : జేఈఈ – మెయిన్స్‌లో మెరిసిన తిరువూరు విద్యార్థులు విజయఢంకా మోగించారు. విజయవాడ నారాయ ణలో ఇంటర్మీడియట్ చదివిన తిరువూరు విద్యార్థులు గోడ జశ్వంత్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 5687వ ర్యాంకు ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 773వ ర్యాంక్ సాధించాడు. షేక్ మున్నా 2818వ ర్యాంక్ సాధించింది. ఇంతటి ఘన విజయాన్ని సాదించిన విద్యార్థులను పట్టణంలోని పలువురు అభినందనలు తెలిపారు.

జశ్వంత్

షేక్ మున్నా

నగరంలో కృష్ణమ్మ చిత్రం యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో కృష్ణమ్మ చిత్ర బృందం సందడి చేసింది. బెజవాడ నగరం ఇతివృత్తంగా నగరంలో 60 రోజులపాటు కృష్ణమ్మ చిత్రాన్ని నిర్మించామని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక విజయవంతం చేయాలని హీరో సత్యదేవ్ కోరారు. స్టెల్లా కాలేజ్ సమీపంలోని హివాగా స్కూల్ ఆఫ్ బ్యూటీ సెంటర్లో కృష్ణమ్మ చిత్ర బృందం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో సత్యదేవ్ మాట్లాడుతూ కృష్ణమ్మ చిత్రాన్ని విజయవాడ పరిసర ప్రాంతాల్లో నిర్మించినట్లు తెలిపారు. ముఖ్యంగా వన్‌టౌన్ వించిపేట కొండ ప్రాంతంలో, మూలపాడు అటవీ ప్రాంతంలో సినిమా చిత్రీకరణ జరిగిందన్నారు. ఈ చిత్రంలో తాను వించిపేట భద్ర క్యారెక్టర్‌లో ప్రేక్షకులకు కనబడతానని చెప్పారు. ముగ్గురు స్నేహితుల మధ్య జరిగే కథే ఈ చిత్రమని తెలిపారు. మే మూడో తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారని చిత్రంలో ఉన్న కంటెంట్ నచ్చి ఆయన ప్రజెంట్ చేయడానికి ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం దర్శకుడు వివి.గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను విజయవాడ నగరంలోనే

పుట్టి పెరిగానని విజయవాడ ఇతివృత్తంగా విజయవాడ అందాలను ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశంతో కృష్ణమ్మ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ చిత్రంలో సత్యదేవ్ పాత్ర పవర్ఫుల్‌గా ఉంటుందని ఆయన నటన సహజంగా ప్రేక్షకులకు కచ్చితంగా ఆకట్టుకునే విధంగా ఉంటుందని చెప్పారు. స్నేహానికి ఉన్న విలువను కృష్ణమ్మ చిత్రంలో చూపించినట్లు ఆయన వివరించారు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారని కథ పరంగా వారి పాత్ర కూడా ఎంతో అద్భుతంగా ఉంటుందని చెప్పారు. ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. రఘు కుంచే, అర్చన, నందగోపాల్, లక్ష్మణ్, కృష్ణ తదితరులు చిత్రంలో వారి పాత్రలకు న్యాయం చేశారని చెప్పారు. అనంతరం హీరోయిన్ అర్చన అయ్యర్ మాట్లాడుతూ కృష్ణమ్మ చిత్రంలో తాను పద్మ అనే క్యారెక్టర్‌లో కనబడతానని క్యారెక్టర్ పేక్షకులకు హత్తుకునేలా ఉంటుందని చెప్పారు.

ఫిడే ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని షామ్‌రామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్పార్క్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో ఫిడే ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్ గురువారం నుండి ప్రారంభమైంది. ఈ పోటీల్లో మన దేశంతో పాటుఇతర దేశాల నుండిసుమారు 400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో 174 మంది ఇంటర్నేషనల్ క్రీడాకారులు పాల్గొన్నారు. తొలుత పోటీలను స్కూల్ ప్రిన్సిపాల్ భారతి దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరంలో

మాట్లాడుతున్న భారతి దార్

ఇంటర్నేషనల్ చెస్ పోటీలు జరగడం సంతోషంగా ఉందని ఈపోటీలకు తమ షామ్‌రామ్ స్కూల్ అతిథ్యమివ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏదో ఒకక్రీడలో రాణించాలని అన్నారు. ముఖ్యంగా చెస్ ఆడటం వలన విద్యార్థులకు మేథో శక్తితో పాటు ఆల్‌రౌండర్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.భీమారావు మాట్లాడుతూ ఆంధ్రా చెస్ అసోసియేషన్ సహకారంతో విజయవాడ నగరంలోని షామ్ రాక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి అన్ని రకాలైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో జరిగే పోటీలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. మన దేశంతో పాటు శ్రీలంక నుండి కూడా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కోనసీమ జిల్లా సెక్రటరీ టి.సురేష్, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్.ఎం.ఫణికుమార్, నంద్యాల జిల్లా సెక్రటరీ రామసుబ్బారెడ్డి, ప్రకాశం జిల్లా సెక్రటరీ ఎస్.కె. అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.